ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు

రంజాన్ వేడుకలను ముస్లింలు గురువారం ఘనంగా జరుపుకున్నారు. నల్లగొండ పట్టణంతోపాటు, నల్లగొండ, నకిరేకల్, మునుగోడు నియోజకవర్గాల్లోని గ్రామాల్లో ముస్లింలు ఈద్గాలు, మసీదుల్లో ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పలువురు రాజకీయ నాయకులు, ప్రముఖులు ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

–సాక్షి నెట్‌వర్క్


నల్లగొండలో రంజాన్ వేడుకల్లో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి


నకిరేకల్ : శుభాకాంక్షలు తెలుపుతున్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం


మైనార్టీ నాయకుడితో జానారెడ్డి, రఘువీర్‌రెడ్డి


కౌన్సిలర్ ఇబ్రహీంతో మంత్రి కోమటిరెడ్డి


శుభాకాంక్షలు చెబుతున్న గుమ్మల మోహన్‌రెడ్డి


వేడుకల్లో పాల్గొన్న శంకర్‌నాయక్


శుభాకాంక్షలు చెప్పకుంటున్న చిన్నారులు


చిన్నారితో మంత్రి కోమటిరెడ్డి


వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, కృష్ణారెడ్డి


ముస్లిం మైనార్టీ నాయకులతో మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి


ముస్లిం మత పెద్దలతో అదనపు ఎస్పీ


వేడుకల్లో పాల్గొన్న మార్కెట్ చైర్మన్, కౌన్సిలర్లు


గట్టుప్పల్ మండల కేంద్రంలో..


మర్రిగూడ : ఈద్గా వద్ద ..


చిట్యాల: పెద్దకాపర్తిలో..


కేతేపల్లి: కొర్లపహాడ్‌లో..


కట్టంగూర్ : అయిటిపాములలో..


నార్కట్‌పల్లి : ఎమ్మెల్యే వీరేశంకు సేమియా తినిపిస్తున్న మైనార్టీ నాయకుడు అజీజ్

క్లుప్తంగా

పల్లివాడ ఆనకట్ట పరిశీలన


ఆనకట్టను పరిశీలిస్తున్న ఏఈ రాములు

శాలిగౌరారం: శాలిగౌరారం ప్రాజెక్టుతోపాటూ ప్రాజెక్టులోకి రాచకాల్వ ద్వారా నీరువచ్చే రామన్నపేట మండలం పల్లివాడ వద్ద మూసీనదిపై ఉన్న హెడ్ రెగ్యులేటర్, ఆనకట్టను నీటిపారుదల శాఖ ఏఈ రాములు గురువారం పరిశీలించారు. శాలిగౌరారం ప్రాజెక్టులోకి మూసీనది వరద నీరు వచ్చేందుకు ఆనకట్టకు ఉన్న తూముల షట్టర్లు ధ్వంసం కావడంతో రాచకాల్వలోకి పూర్తిస్థాయిలో నీరురాకుండా మూసీ నదిలోకి పారుతోంది. మూసీ నదిలోకి వరదనీరు వెళ్లకుండా శాలిగౌరారం ప్రాజెక్టు రాచకాల్వలోకి నీటి ప్రవాహం పెరిగే విధంగా చర్యలు చేపడతామని ఏఈ తెలిపారు. ఆయనవెంట చామల వెంకటరమణారెడ్డి, రైతులు ఉన్నారు.

మద్దతు ధర చట్టం కోసం పోరాటాలకు సిద్ధం కావాలి


మాట్లాడుతున్న కున్‌రెడ్డి నాగిరెడ్డి

నల్లగొండ టౌన్ : రైతాంగానికి మద్దతు ధర చట్టం కోసం పోరాటాలకు సిద్ధం కావాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి కున్‌రెడ్డి నాగిరెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యుడు బండ శ్రీశైలం పిలుపునిచ్చారు. గురువారం ఆలిండియా కిసాన్ సభ 89వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దొడ్డి కొమురయ్య భవన్ వద్ద జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతాంగానికి మద్దతు ధర చట్టం చేయడంలో విఫలమైన బీజేపీని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కుంభం కృష్ణారెడ్డి, దండంపల్లి సరోజ, ఊట్కూరి మధుసూదన్‌రెడ్డి, మేకల రవీందర్‌రెడ్డి, గద్దం రాములు, విష్ణుమూర్తి, మల్లయ్య, బుచ్చిరెడ్డి, రామకృష్ణారెడ్డి, యాదయ్య, మారయ్య, వెంకటేశ్వర్లు, ముత్తయ్య, జాన్‌రెడ్డి, శ్రీనివాస్‌చారి, శివమ్మ, శ్యామల, ప్రసన్న, జానయ్య, సువర్ణ, రమేష్, నారాయణ పాల్గొన్నారు.

నేడు ఉచిత కంటి పరీక్షలు

నల్లగొండ టూటౌన్: పట్టణంలోని యూటీఎఫ్ భవన్‌లో శుక్రవారం రిటైర్డ్ ఉద్యోగులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నూకల జగదీష్‌చంద్ర, పందిరి శ్యాంసుందర్ తెలిపారు. హైదరాబాద్‌లోని మ్యాక్సివిజన్ శ్రీమహాలక్ష్మి కంటి ఆస్పత్రి వారి ఆధ్వర్యంలో రిటైర్డ్ ఉద్యోగులకు హెల్త్ కార్డుపై కంటి పరీక్షలు, ఉచితంగా ఆపరేషన్లు చేస్తారని పేర్కొన్నారు. అదేవిధంగా ఆరోగ్యశ్రీ కార్డు ఉన్న సాధారణ వ్యక్తులకు కూడా కంటి పరీక్షలు, ఆపరేషన్లు చేస్తారని అన్నారు. ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కనకదుర్గ ఆలయంలో పూజలు


పూజలు నిర్వహిస్తున్న భక్తులు

నకిరేకల్: పట్టణంలోని కనక దుర్గామాత ఆలయంలో గురువారం సహస్త్ర దుర్గ మన అమ్మ –మనసారె కార్యక్రమం నిర్వహించారు. 21మంది సారె కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆలయలో ప్రత్యేక పూజలు చేశారు. బ్రహ్మదేవర పద్మ, గర్రె ఝాన్సీ, రావిరాల కవిత, చల్ల రమాదేవి, వెంకటలక్ష్మి, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామనవమి వేడుకలకు తలంబ్రాల తయారీ

చౌటుప్పల్ : పట్టణంలో ఈనెల 17న నిర్వహించనున్న శ్రీసీతారాముల కల్యాణం కోసం మహిళలు తలంబ్రాలను తయారు చేసే కార్యక్రమాన్ని గురువారం స్థానిక దేవాలయంలో ప్రారంభించారు. కొత్తగా పంట కోసిన వడ్లను తీసుకొచ్చి వాటిని రోట్లో వేసి దంచి తలంబ్రాలు తయారు చేశారు. కల్యాణం రోజునాటికి పూర్తిగా అక్షింతలను తయారు చేస్తామని మహిళలు తెలిపారు. కార్యక్రమంలో వెన్‌రెడ్డి సంధ్య, కామిశెట్టి శైలజ, ఉజ్జిని మంజుల, పోలోజు శ్రీలత, చింతల కరుణ, బొబ్బిళ్ల సంధ్య, ఉప్పల కుసుమ, సూరోజు శోభారాణి, బొబ్బిళ్ల సుజాత, దాడి పద్మ, సునీత, సంధ్య, సంగీత, రమాదేవి, వాణి, లక్ష్మమ్మ, శ్రావణి, ఝాన్సీ, కీర్తన, రాజశ్రీ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక

శాలిగౌరారం: మండలంలోని ఎన్‌జీ కొత్తపల్లి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు గన్నపురెడ్డి లక్ష్మారెడ్డి గురువారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సమక్షంలో హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. లక్ష్మారెడ్డికి మంత్రి కోమటిరెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

వేసవి అలవెన్స్ పెంచాలి


మాట్లాడుతున్న నారి అయిలయ్య

చిట్యాల: ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు వేసవికాలం అలవెన్స్ ముప్పయి శాతం పెంచాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి అయిలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల మండలం పేరేపల్లి గ్రామంలో ఉపాధి హామీ పనులను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు కొలతలతో పనిలేకుండా వేతానాలు చెల్లించాలని, పనిచేసే చోట మంచినీరు, టెంట్, మెడికల్ కిట్స్ అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. పని చేసేచోట ప్రమాదానికి గురై మృతి చెందితే ఇరవై లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు కత్తుల లింగస్వామి, మండల కార్యదర్శి మెట్టు పరమేష్, మండల ఉపాధ్యక్షుడు అర్రూరి నర్సింహ, అంతటి యాదయ్య, అంతటి నర్సింహ, వెంగటి రేణుక, బొడిగె శోభ, అంతటి పార్వతమ్మ, అంజమ్మ, పారిజాత పాల్గొన్నారు.

ఏఐకేఎస్ ఆవిర్భావ దినోత్సవం


జెండా ఆవిష్కరిస్తున్న కందాల ప్రమీల

కేతేపల్లి: అఖిల భారత కిసాన్‌సభ(ఏఐకేఎస్) ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం మండల కేంద్రంలో రైతు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర మహిళా కన్వీనర్ కందాల ప్రమీల పాల్గొని ఏఐకేఎస్ జెండాను ఆవిష్కరించారు. రైతు సంఘం మండల అధ్యక్షుడు కోట లింగయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బొజ్జ చినవెంకులు, సీతారాములు, ఆదిమళ్ల సుధీర్, సీహెచ్.లూర్దుమారయ్య కర్ర బాలయ్య, అబ్రహం, కూకుట్ల శోభన్, సత్తిరెడ్డి, గుండగాని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తిగా సీసీ రోడ్డు నిర్మాణం


తాళ్ళవెల్లెంలలో అసంపూర్తిగా ఉన్న సీసీ రోడ్డు

చిట్యాల: మండలంలోని తాళ్ళవెల్లెంల యూపీఎస్ సమీపంలో అసంపూర్తిగా నిర్మించిన సీసీ రోడ్డుతో ఆ గ్రామస్తులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాల ప్రహరీకి ఆనుకుని గ్రామంలోకి వెళ్లేందుకు ఎస్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఇరవై రోజుల క్రితం చేపట్టారు. పాఠశాల ప్రహరీ నుంచి గుణగంటి రాములు ఇంటి సమీపం వరకు సీసీ రోడ్డు నిర్మించాల్సి ఉంది. అయితే ఇరువైపులా సీసీ రోడ్డు నిర్మించిన కాంట్రాక్టర్.. రోడ్డు మధ్యలో యాభై మీటర్ల వరకు ఖాళీగా వదిలివేశాడు. అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా సీసీ రోడ్డు నిర్మాణాన్ని మధ్యలో యాభై మీటర్ల వరకు వదిలివేశారని ఆ గ్రామ ఎంపీటీసీ వడ్డెపల్లి లక్ష్మయ్య, పజ్జూరి అజయ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. సీసీ రోడ్డు నిర్మాణం పూర్తి చేసి గ్రామస్తుల ఇబ్బందులు తొలగించాలని సంబంధిత శాఖ అధికారులను గ్రామస్తులు కోరుతున్నారు.

సీపీఎం అభ్యర్థిని ఆదరించి గెలిపించాలి


కేతేపల్లి : మాట్లాడుతున్న ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

కేతేపల్లి: పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే సీపీఎం అభ్యర్థి ఎండీ.జహంగీర్‌ను ప్రజలు ఆదరించి గెలిపించాలని సీపీఎం జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం కేతేపల్లిలో నిర్వహించిన సీపీఎం మండల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో పదేళ్ల పాటు అధికారంలో ఉన్న ఎన్‌డీఏ ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టి పేదల పొట్టగొట్టిందన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిన బీజేపీ నాయకులు మళ్లీ ఎన్నికల్లో దేవుడి పేరు చెప్పి ఓట్లు అడిగేందుకు వస్తున్నారని అన్నారు. సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు కందాల ప్రమీల, జిల్లా కమిటీ సభ్యుడు బొజ్జ చినవెంకులు, మండల కార్యదర్శి సీహెచ్.లూర్దుమారయ్య, నాయకులు కోట లింగయ్య, గుండగాని శ్రీను, లకపాక రాజు, కూకుట్ల శోభన్ పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో సీపీఎంను గెలిపించాలి

చిట్యాల: సీపీఎం అభ్యర్థులను పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు తుమ్మల వీరారెడ్డి కోరారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో గురువారం పార్టీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ముప్పై ఐదేళ్లుగా పోరాటం చేస్తున్న ఎండీ.జహంగీర్‌ను భువనగిరి పార్లమెంట్ సభ్యుడిగా గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో బొంతల చంద్రారెడ్డి, జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, మల్లం మహేష్, కత్తుల లింగస్వామి, దేశబోయిన స్వరూప, పంది నరేష్, అర్రూరి శంభయ్య, మామిడి రాములు, బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధిగా శ్రీను

సంస్థాన్ నారాయణపురం : మండలంలోని గుజ్జ గ్రామానికి చెందిన ఎలిజాల శ్రీనును బీజేవైఎం అధికార ప్రతినిధిగా నియమితులయ్యారు. ఈమేరకు జిల్లా అధ్యక్షుడు పట్నం కపిల్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.

ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా చండీశ్వర్

దేవరకొండ : బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా దేవరకొండ పట్టణానికి చెందిన చండీశ్వర్ నియమించారు. ఈ మేరకు ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు శ్రీను నియామకపత్రం అందజేశారు. తన నియామకానికి సహకరించిన నాయకులు, అయన కృతజ్ఞతలు తెలిపారు.

సామాజిక సేవలో ముందుండాలి

మిర్యాలగూడ టౌన్ : సామాజిక సేవలో రోటరీ క్లబ్ ముందుండాలని రోటరీక్లబ్ డిస్ట్రిక్ గవర్నర్ శంకర్‌రెడ్డి అన్నారు. గురువారం రోటరీ క్లబ్ సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం మిర్యాలగూడ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఐదు గురు బాలికలకు సైకిళ్లను పంపిణీ చేశారు. అలాగే స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థిని సాయి సింధుకు పట్టణానికి చెందిన అల్లాని వెంకటేశ్వర్లు –శ్రీదేవి దంపతులు రూ.8వేల విలువైన సైకిల్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నర్ శంకర్, మిర్యాలగూడ రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు సుబ్రమణ్యం, అంతయ్య, సభ్యులు గౌరు దయాకర్, హరినాథ్, ఉమాశేఖర్ పాల్గొన్నారు.

మహాత్మా జ్యోతిరావ్ ఫూలేకు ఘన నివాళి

నల్లగొండ: జ్యోతిరావ్ పూలే జయంతి సందర్భంగా గురువారం నల్లగొండ పట్టణంలోని పూలే విగ్రహానికి అరుంధతీయ మేధావుల సంఘం ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి భాషపాక చంద్రశేఖర్, శ్రీపతి యాదయ్య, డేవిడ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ టౌన్ : మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి సందర్భంగా గురువారం గడియారం సెంటర్‌లో పూలే విగ్రహానికి పలు సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ సంఘం అధ్యక్షుడు చక్రహరి రామరాజు, గౌరవ అధ్యక్షుడు కంది సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శి నేలపట్ల సత్యనారాయణ, కాసోజు విశ్వనాథం, నల్ల సోమమల్లయ్య, చొల్లేటి రమేష్, బొర్ర సుధాకర్, పాలడుగు నాగార్జున, చిక్కుల్ల రాములు, వెంకటనర్సయ్య, ప్రభావతి, జగన్‌కుమార్, సమీర్‌కుమార్, పరమేష్, గోలి సైదులు, నాగేశ్వర్‌రావు, ఎల్లంరాజు, భిక్షమయ్య, మురళి, చొల్లేటి ప్రభాకర్, పర్వతాలు, యాదయ్య, దుడుకు లక్ష్మీనారాయణ, గుండు వెంకటేశ్వర్లు, టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు నాగిల్ల మురళి, ప్రధాన కార్యదర్శి జె.శేఖర్‌రెడ్డి, డీవి రాజు, బి.భాస్కర్‌లు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో..

బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో స్థానిక గడియారం సెంటర్‌లోని జ్యోతిరావ్ పూలే విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, బోనగిరి దేవేందర్ పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో..

జ్యోతిరావ్ పూలే జయంతి సందర్భంగా గడియారం సెంటర్‌లోని పూలే విగ్రహానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గోలి మధుసూదన్ రెడ్డి, కన్మంతరెడ్డి శ్రీదేవిరెడ్డి, దాయం భూపాల్‌రెడ్డి, మహేష్, శాంతి స్వరూప్ పాల్గొన్నారు.

పీఆర్టీయూ టీఎస్ ఆధ్వర్యంలో..

రామగిరి(నల్లగొండ): మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి సందర్భంగా క్లాక్ టవర్ సెంటర్లో పూలే విగ్రహానికి పీఆర్టీయూ టీఎస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. యూనియన్ జిల్లా అధ్యక్షుడు డీవీఎస్.ఫణికుమార్, ప్రధాన కార్యదర్శి కాలం నారాయణరెడ్డి, గౌరవ అధ్యక్షుడు ఓరుగంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : వర్ణ వివక్షకు వ్యతిరేకంగా పోరాటం చేసిన మహాత్మా జ్యోతిరావ్ పూలే గొప్ప సంఘ సంస్కర్త అని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నకిరేకల్‌లో గురువారం పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వర్లు, గాదగోని కొండయ్య, వీరార్జున్‌రెడ్డి, కొమ్మనబోయిన సైదులుయాదవ్, మంగినపల్లి రాజు, యాసారపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


నకిరేకల్: పూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో..

నకిరేకల్‌లో నర్రా రాఘవరెడ్డి భవనంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కందాళ ప్రమీల, రాచకొండ వెంకట్‌గౌడ్, వంటిపాక కృష్ణ, వంటిపాక వెంకటేశ్వర్లు, గుడుగుంట్ల బుచ్చిరాములు తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి వేడుకలను మండలంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఎంపీటీసీ చిరుమర్తి యాదయ్య, మాజీ ఎంపీటీసీ ఐతరాజు యాదయ్య, రాధారపు భిక్షపతి, చెర్కు పెద్దులు, బోయపల్లి శ్రీను, చింతపల్లి బయ్యన్న, పాల్వాయి బాస్కర్‌రావు, మునుకుంట్ల గణేష్, కొరివి శంకర్, నాగరాజు, పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల: మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతిని చిట్యాలలో మహనీయుల విగ్రహాల ఏర్పాటు కమిటీ వ్యవస్థాపక చైర్మన్ పోకల దేవదాసు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శివనేనిగూడెంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ బోడ స్వామి, గాలి లింగయ్య, పోకల అశోక్, పోకల యేసురత్నం, బోడ శ్రీను, నూనె శ్రీకాంత్, జిట్ట మల్లేష్, కుక్కల భిక్షం, గంగారపు గణేశ్, చిత్రగంటి ప్రవీణ్, పామనగుళ్ళ అచ్చాలు, నారబోయిన శ్రీనివాసులు, బొడ్డు బాబురావు, జిట్ట కృష్ణ, బరాల యాదగిరి, చిత్రగంటి నాగరాజు పాల్గొన్నారు.

శాలిగౌరారం: మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి వేడుకలు గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జ్యోతిరావ్ పూలే చిత్రపటానికి ఎంపీడీఓ లక్ష్మయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. వేడుకల్లో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


నల్లగొండ : నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు


నల్లగొండ : నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి కృష్ణారెడ్డి

కట్టంగూర్ : పూలే జయంతి వేడుకలను మండల కేంద్రంలోని ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయాల తోపాటు పలు గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య, సూపరింటెండెంట్ చలపతి, ఏపీఓ రాంమోహన్, సిబ్బంది గోవింద్, లక్ష్మణ్, శేఖర్, ఇందిర, రామలింగం, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

చండూరు: జ్యోతిరావ్ పూలే జయంతి ఉత్సవాలను మండల కేంద్రంలో బీఎస్పీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నేరెళ్ల ప్రభుదాస్, పూదరి నరసింహ పాల్గొని పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పల్లేటి వినోద్‌కుమార్, శంకర్, కడారి సైదులు, చాపల నాగరాజ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

గట్టుప్పల్ మండలంలో..

రంజాన్ వేడుకలను గట్టుప్పల్ మండల పరిధిలో ముస్లింలు గురువారం ఘనంగా జరుపుకున్నారు. ముస్లింలకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నామని జగన్నాథం, గ్రామ శాఖ అధ్యక్షుడు సామల యాదయ్య శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అబ్దుల్ ఖదీర్, ఎండీ రబ్బాని, ఎండీ పాషా, ఎండీ జల్లు, ఎండీ.ఆరిఫ్, ఎండీ.వాజిద్, ఇక్బాల్, ఎండీ.అబ్బాస్, ఎండీ.ఖలీల్, ఎండీ.నయీమ్, ఎండీ.యూసుఫ్, వాహిద్ పాల్గొన్నారు.

నాంపల్లి : మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతిని గురువారం దళిత సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, దళిత సంఘాల నాయకులు వినోద్‌కుమార్, జి.రమేష్, వెంకటయ్య, వంశీ, కోటేష్, ప్రవీణ్, సైదులు, చిన వెంకటయ్య, మల్లయ్య, సత్తయ్య, రాములు, యాదయ్య, నర్సింహ, వెంకటయ్య, కొండయ్య పాల్గొన్నారు.


శాలిగౌరారంలో..